ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 31
సంచిక : 31
పేజీలు : 3

ఆదివారం, ఆగస్టు 31, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## పైలెట్ ప్యాక్స్ సెంటర్‌గా పాలేరు

• రైతులకు యూరియా పంపిణీ • అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**టీ మీడియా,ఆగస్టు30,ఖమ్మం:**



ప్యాక్స్ కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే మంగళవారం నుంచి ప్యాక్స్ కేంద్రాలు, ప్యాక్స్ ఉప కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అన్నారు.పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రతి 2500 ఎకరాల భూ విస్తీర్ణానికి ప్యాక్స్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వున్న ప్యాక్స్ కేంద్రాలకు అదనంగా 34 ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటికి వ్యవసాయ విస్తరణ అధికారులను ఇంచార్జి లుగా నియమించామని అన్నారు. ఉప కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఈ పాస్ యంత్రాలు, లైసెన్సులు త్వరగా అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సబ్ సెంటర్ కు అవసరం మేరకు యూరియా స్టాక్ ప్రత్యేక వాహనాల్లో చేరేలా మార్క్ ఫెడ్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్యాక్స్ పరిధిలో కేటాయించిన రూట్ అధికారి స్టాక్ సంబంధిత సెంటర్ కు చేరేలా పర్యవేక్షించాలని అన్నారు. యూరియా విక్రయాల సమయంలో స్టాక్ రిజిస్టర్, సేల్ రిజిస్టర్ నిర్వహణ, ఈ పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం పరిశీలించి యూరియా ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా బ్యాగ్ అమ్మిన తర్వాత వచ్చిన డబ్బును సంబంధిత ప్యాక్స్ సీఈఓ కు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పంచాయతీరాజ్ , రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖల నుంచి ఉప కేంద్రాల నిర్వహణ కు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ చేసే ప్యాక్స్ సెంటర్ ల వద్ద, యూరియా తరలింపు ప్రక్రియలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారుత్యక్షంగా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ లు పర్యవేక్షిస్తారని, ఎటువంటి అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. యూరియా పంపిణీ ఉపకేంద్రాల ఏర్పాటు పై రైతులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భారీ క్యూ లైన్ ల అవసరం లేకుండా ఏ సమయంలో వచ్చి ఎరువులు తీసుకోవాలో రైతులకు నిర్దిష్ట సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్

మిగతా 2లో

## కాంగ్రెస్‌ది ప్రజా వ్యతిరేక పాలన

• గెలుపు గుర్రాలకే స్థానిక సీట్ లు

• బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**టీ మీడియా,ఆగస్టు30, అశ్వారావుపేట:**



ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసి కోర్ట్ ఆదేశాలతో నేడు హడావుడి చేస్తుందని బీఆర్ఎస్ జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు అన్నారు. నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం అశ్వారావుపేట లోని సత్యసాయి కళ్యాణ మండపంలో నియోజక ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చుకున్నారు అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు పార్టీలు అతీతంగా ఇచ్చామని అన్నారు.ఎప్పుడో పీవీ నరసింహ రావు ప్రభుత్వంలో రాష్ట్రంలో మూడు గురుకులాలు ఇస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం నియోజక వర్గానికి రెండు మూడు గురుకులాలు ఇచ్చింది అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ వచ్చిందని,ఎవరైతే ఈ ప్రభుత్వంలో అత్యుత్సాహంగా టిఆర్ఎస్ ప్రభుత్వ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారో వారి పేర్లు రాసి పెట్టుకొని ఉండాలని,ఎవరిని వదిలే ప్రసక్తి లేదు అన్నారు.కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం తో పాటు ఆడపడుచులకు రూ. 25 వేలు, ఇవ్వకుండా ఇంకా ఇచ్చిన హామీలే చాలా వరకు గాలికి వదిలేసారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల శిలా పలకల దిమ్మలను చాలా చోట్ల పడ గొట్టారని అలాంటి వారిని ఎవరిని వదిలే ప్రసక్తి లేదు అన్నారు.ఇప్పుడు గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలకు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేశామని ప్రజలు బాధపడుతున్నారు అని అన్నారు.గర్భిణీ స్త్రీలకు పోషకాహార ఆహారాన్ని, కేసీఆర్ కిట్ల ను అందించామని అన్నారు.వరదల సమయంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది పడకుండా వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను కాపాడిన ఘనత, వరద బాధితులకు ఆహారాన్ని అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. వరదల సమయంలో హెలికాప్టర్ ను వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడ కుండా మంత్రులు వాడుకుంటున్నారు అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో మంజూరైన అనేక సంక్షేమ పథకాలు మేమే మంజూరు చేపించామని చెప్పుకుంటూ తిరుగుతున్నారని ఎద్దేవా చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ప్రజలలోకి తీసుకువెళ్ళి దానికి స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు టిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలి అన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఈ ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకన్నా ఎక్కువ సీటు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.స్థానిక సంస్థలలో ఎక్కువ సర్పంచుల ను ఎంపీటీసీలు ను జడ్పీటిసిల ను గెలిపించి ఎంపీడీవో ఆఫీసులో కూర్చొని ఇందిరమ్మ ఇల్లు ఎలా రావో చూసు కుందామన్నారు. ఎన్నికలు ఏదైనా గులాబీ జెండా ఎగరాలి అని అన్నారు.

ఇప్పుడు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇసుక దందా మట్టి దందా చేస్తున్నారు

మిగతా 3లో

## దెబ్బతిన్న పంటలకుపరిహారం చెల్లించాలి

• తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పోతినేని

• పరిశీలించిన రైతు సంఘం బృందం



**టీ మీడియా, ఆగస్టు 30, కొణిజర్ల :** నాలుగు రోజులుకురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామంలో రైతులతో కలిసి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ భారీ వర్షాల ప్రభావం పెసర పంటను పూర్తిగా దెబ్బతీసింది. ఎకరాకు 4 నుంచి 5 కింటాలు దిగుబడి వచ్చే పెసర ఎందుకు పనికిరాని విధంగా పంట పొలంలోనే మొలకలు ఎత్తి బూజు పట్టి పోయిందని అన్నారు.పత్తి వరి ఇతర పంటలు ముంపుకు గురి అయ్యాయని కొన్ని ప్రాంతాల్లో ఇసుక మేటలు పడటంతో రైతులకు భారీ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న అన్ని పంటలకు నష్టపరిహారం అందించాలని పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులు ఎకరాకి 20 నుంచి 30 వేలు ముందస్తు చెల్లింపులు చేసి పంటలు సాగు చేస్తే భారీ వర్షాలు మూలంగా దెబ్బతిని దిక్కుతోచని పరిస్థితుల్లో కౌలు రైతులు ఉన్నారని.ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం అందించాలని పంట నష్టం పై సమగ్ర సర్వే చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయుటంలో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుంది అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శ ప్రతి విమర్శలు చేసుకోవటంతో సమస్య పక్కదారి పడుతుందని రాష్ట్ర అవసరాలకు తగిన విధంగా యూరియా సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అందుకు తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు కూడా బాధ్యత వహించాలని అన్నారు.జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుని సకాలంలో రైతులకు యూరియా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు, బొంతు రాంబాబు,చింత నిప్పు నరసింహారావు, చెరకు మల్లి పురుషోత్తం, కరుణాకర్, పులి నరసింహారావు, ఐనాల రాజేష్, దమ్మలపాటి మురళి, ఐనాల నాగయ్య , చింత నిప్పు నరసింహారావు,నరసింహారావు కొప్పుల ప్రసాద్, కొప్పుల నరసింహారావు, కొప్పుల మధు, ఇల్లందుల శ్రీను, ఇలారపు శేషయ్య ,సత్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరులో 77% బొగ్గు ఉత్పత్తి

• సమావేశంలో జీఎం

**టి మీడియా, ఆగస్టు 30,పినపాక ప్రతినిధి:**
సింగరేణి మణుగూరు ఏరియాలో ఆగస్టు నెలలో 77 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆగస్టులో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7 లక్షల58 వేల 500 టన్నులు కాగా,5 లక్షల 58 వేల755 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ ల కారణంగా బొగ్గు ఉత్పత్తి తగ్గిందన్నారు. ఈ సమావేశంలో కొండాపురం ఏజెంట్ వీరభద్రరావు, ఓసి ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, ఏరియా రక్షణ అధికారి వెంకట రామారావు, ఏజీఎం ( ఐ ఈ డి ) సిహెచ్ రాంబాబు, డీజీఎం ( పర్సనల్) ఎస్ రమేష్, డీజీఎం ( సివిల్ ) శివ ప్రసాద్, డిప్యూటీ సీఎంఓ జ్యోతిర్మయి, పర్యావరణ అధికారి జె శ్రీనివాసరావు, సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె స్వప్న, డివైఎఫ్ఎం పి రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## డబుల్ ఓటర్లను తొలగించాలి

**-రాజకీయ పార్టీల నాయకులు**

**టీ మీడియా,ఆగస్టు30,ఖమ్మం రూరల్:** ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థలకు సంబంధించి ఓటరు జాబితాలో ఉన్నటువంటి డబుల్ ఓటర్లను తొలగించాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ ఎంపీడీఓ శ్రీదేవి తన కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకురాలు పద్మావతితో కలిసి ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలని ఎంపీడీఓ కోరారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు స్పందిస్తూ.. పలు గ్రామాల్లో ఒకే పేరుతో డబుల్ ఓట్లు ఉన్నందున జాబితాను సవరించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన ఓటర్లను సైతం తొలగించాలన్నారు.మండలంలోని పిట్టలవారిగూడెంలో పోలింగ్ బూత్ లేకపోవడం వల్ల ఆ గ్రామ ఓటర్లు సుమారు 3 కిలోమీటర్ల పైగా వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందందున అక్కడ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. సెప్టెంబర్ 2వ తేదీన ఓటరు జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, ఆ జాబితాలో నిబంధనలకు అనుగుణంగానే తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సిపిఎం నేత నండ్ర ప్రసాద్, టిడిపి మండలాధ్యక్షుడు కె.నాగేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్ పాల్గొన్నారు.



## వివాదాల త్వరితగతిన పరిష్కారానికి మెగా లోక్ అదాలత్'

**టీ మీడియా,ఆగస్టు30,మధిర:** ప్రజల న్యాయ వివాదాలు త్వరగా పరిష్కారం కోసం మెగా లోక్ అదాలత్ ప్రధాన వేదికగా నిలుస్తుందని న్యాయమూర్తులు ఎన్.ప్రశాంతి, వేముల దీప్తి అన్నారు. శనివారం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో సెప్టెంబర్ 13వ తేదీన జరిగే మెగా లోక్ అదాలత్ ఏర్పాట్లపై మధిర సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెగా లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.అదేవిధంగా చిన్న చిన్న దొంగతనం కేసులు, క్షణికావేశంతో చిన్న కేసుల విషయంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి కేసుల రాజీకి ప్రయత్నం చేయాలన్నారు. ఈ సమావేశంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం.అబ్రహం, సిఐ డి.మధు, డి.రమేశ్, ఎస్ఐలు లక్ష్మి భార్గవి, రమేశ్, వెంకన్న, వెంకటేశ్, కృష్ణ, రామారావు, సి.జనార్ధన్ రెడ్డి, సాయి రామ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.పుల్లారావు, వి.మాధురి, తేజ పాల్గొన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి : జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి



**టీ మీడియా,ఆగస్టు30,ఇల్లెందు :** ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని ఇల్లెందు కోర్టు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం ఇల్లెందు పట్టణ సబ్ జైల్‌ను ఆమె సందర్శించారు. సబ్ జైల్ పరిసరాలను, వంటశాలను పరిశీలించారు. వర్షాకాలం వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఖైదీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. జైలు జీవితం ఒక పాఠంగా తీసుకుని సత్ప్రవర్తనతో మెలగాలన్నారు.అనంతరం ఖైదీలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపెల్లి ఉమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తీక్, సబ్ జైల్ సూపరింటెండ్ చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ భుజరంగ రాజు, జైలు సిబ్బంది భాస్కర్ పాల్గొన్నారు.

## పైలెట్ ప్యాక్స్ సెంటర్‌గా పాలేరు

కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ అన్వర్, కూసుమంచి ఏడిఏ ఎం. సతీష్, ఏ ఓ టెక్నికల్ ఎస్. పవన్ కుమార్, ఎంపిఈఓలు, ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిటిలు, ఆర్ఐలు, ఎంపిఓలు., ఇరిగేషన్ ఏఈ లు, ఏఈఓ., విఏఓ., పంచాయతీ సెక్రటరీలు, సొసైటీ సీఈఓలు, సొసైటీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్లకు ఏవో వార్నింగ్



**-లైసెన్స్ రద్దు: తారా దేవి**

**టీ మీడియా ,ఆగస్టు 30 ,కామేపల్లి:** మండలంలోని ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాల డీలర్లకు సమావేశం, కామేపల్లి రైతు వేదికలో శనివారం నాడు నిర్వహించిన, సమావేశంలో మండల ఏవో తారా దేవి మాట్లాడుతూ రైతులకు ఎరువులు ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్ కు తరలించి ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ అమ్మిన, ఎరువులతో పాటు వేరే మందులు లింకు పెట్టిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే లైసెన్స్ రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి డీలర్లు కు వారందరికీ కూడా సూచనలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మాలని ,కట్టలు అమ్మేటప్పుడు వేరే ప్రొడక్ట్స్ లింకు చేయవద్దని అందరు కూడా స్టాక్ బోర్డులను డిస్ప్లే చేయాలని స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని. పి.ఓ . మెషిన్ లలో ఉన్న స్టాక్ లకు మరియు గోదాములలో ఉండే స్టాక్ లకు సరి సమానంగా ఉండేట్లు చూడాలనితప్పనిసరిగా రైతులకు బిల్లు ఇవ్వాలని లైసెన్స్ లలో ఓ ఫార్మ్ లను మరియు పురుగుమందుల లైసెన్స్ లలో పి. సీ.లను పొందుపరచుకోవాలని . అందరు కూడా వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని లేనిచో శాఖ పరిమైన చర్యలు తీసుకొన పడతాయని డీలర్లకు సమావేశం తెలియజేయడం.సమావేశ అనంతరం డీలర్లకు కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నానో యూరియా నానో డిఏపీ వాడకం వల్ల కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించినారు.కళాజాత బృందం వారిచే నానో యూరియా మరియు డిఏపి వాడకం వల్ల కలిగే ఉపయోగాలను కళాజాత ప్రదర్శింపజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి తారా దేవి, కొమ్మినేపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి బి.భాస్కర్, కోరమండల్ కంపెనీ ప్రతినిధులు సీనియర్ జోనల్ మేనేజర్ ఏ .సుమన్ , ఫణి కుమార్, మరియు సిబ్బంది నిఖిలేశ్వర్, మధు , కామేపల్లి సొసైటీ సీఈఓ గాదె నాగయ్య కొండయ్య గూడెం సొసైటీ సీఈవో ముత్తయ్య ,డీలర్లు అయిన కట్ట కిషోర్,, మోత్కూర్ సీతయ్య, గట్టి కొప్పుల నారాయణరెడ్డి, బుక్య శ్రీను, భూక్య బాలాజీ, కాలం ఉపేందర్రెడ్డి, అంబడిపూడి హరీష్, గడిపర్తి శ్రీనివాస్, బసవయ్య, బానోత్ భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర పోరాట వాది నర్సింహరావు

**-ఉద్యోగ విరమణ కార్యక్రమం**

**టీ మీడియా,ఆగస్టు30, సింగరేణి (కారేపల్లి) :** స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) డోలమైట్ మైన్స్ ప్రధాన కార్యదర్శి గా కార్మిక సమస్యలపై గుంపెనపల్లి నర్సింహరావు నిరంతర పోరాటాలు నేర్పారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం మాధారం టౌన్ షిఫ్‌లో నర్సింహరావు పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గుంపెనపల్లి నర్సింహరావు- సరస్వతి దంపతులను సీపీఐ(ఎం), సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ గుంపెనపల్లి నర్సింహరావు మైన్స్‌లో కార్మిక నేతగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై సైతం పోరాడారన్నారు. ఆయనకు ఉద్యోగ విరమణ తప్ప ఉద్యమానికి విరమణ లేదన్నారు. భవిష్యత్తు ప్రభుత్వం రంగ సంస్థలను మోడీ ప్రైవేట్ పరం చేయకుండా చేపట్టబోయే ఆందోళన పోరాట కార్యక్రమంలో నరసింహారావు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయు సింగరేణిమండల కన్వీనర్ నరేంద్ర, గుర్రం వెంకటేశ్వర్లు, నాయకులు వజ్జా రామారావు, తుమ్మోజు రామ్మూర్తి. పొట్లకాయల రమేష్, పాపిన్ని నాగేశ్వరరావు, తేజావత్ రాందాస్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బలవన్మరణాల బలిపీఠం కాకుడదు

**ఆత్మహత్య నివారణకమిటీ ఛైర్మన్ డాక్టర్ పరికిపండ్ల**

**టీ మీడియా,ఆగస్టు30, సింగరేణి (కారేపల్లి) :**



జీవితంలో విజయం, వైఫల్యాలు సహజమని, విజయానికి పొంగిపోయి, వైఫల్యాలకు కృంగిపోవద్దని ఆత్మహత్యల నివారణ కమిటీ ఛైర్మన్ పరికిపండ్ల అశోక్, కారేపల్లి ఎస్సై బ్కెరు గోపి లు అన్నారు. శనివారం కారేపల్లిలో ఆత్మహత్య నివారణ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈసదస్సు లో వారు మాట్లాడుతూ అత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత అని, సమస్యలతో కృంగిపోతున్న వ్యక్తులకు ధైర్యం కల్పించాలని కోరారు. తనకి ఎవరూ లేరనే, అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తి తనకు అన్ని దారులు మూసుకుపోయాయనే ఆలోచనతో ఆత్మహత్య ప్రయత్నం చేస్తారన్నారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత ఇరవై ఏండ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆత్మహత్య నివారణ మార్గాలు, జీవిత సంఘర్షణ, ఆధ్యాత్మిక పరిష్కార మార్గాలు, యోగా వంటి అంశాలపై వివరించారు. అనంతరం ఆత్మహత్యలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి లతోపాటు, సామాజికవేత్తలు కందగట్ల వెంకన్న, గోపిశెట్టి సత్యనారాయణ, అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**టీ మీడియా,ఆగస్టు30, సింగరేణి (కారేపల్లి) :** ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కారేపల్లి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్(రామలింగాపురం)లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కారేపల్లి క్రాస్ రోడ్ కు చెందిన షేక్ గోర్ పాషా ఏనాని(30)కి తల్లాడ మండలం కలకోడిమ గ్రామానికి చెందిన అనూషతో నాలుగేళ్ల కిందట వివాహమైంది. వీరికి 15 నెలల బాలుడు ఉన్నాడు. గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడడంతో అనూష పుట్టింటికి వెళ్ళింది. దీంతో మానస్థాపం, మనోవేదనకు గురైన గోర్ పాషా శనివారం తెల్లవారుజామున వంటింట్లో ఫ్యాన్ ఉక్కుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి జానీమియా ఫిర్యాదుతో కారేపల్లి ఎస్సై బ్కెరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఏఎన్ఎంలకు ఎన్సీడీ ఆన్‌లైన్ విధులు వద్దు

**వైద్యాధికారికి ఏఎన్ఎంల వినతి**

**టీ మీడియా,ఆగస్టు30, సింగరేణి (కారేపల్లి):**



ఏఎన్ఎంలకు అక్రమిత వ్యాధులకు సంబంధించి అన్‌లైన్ పనులతో పని ఒత్తిడి పెరిగిందని దాని నుండి ఏఎన్ఎంలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ శనివారం కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఎన్ఎం లు మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నిర్ధారన ప్రకియలో ఏఎన్ఎంలు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అఫ్‌లైన్‌లో రిపోర్టులు తయారు చేయాలని ఉన్నతాధికారులు సూచించారని, కాని ఇప్పుడు అన్‌లైన్ ఎంట్రీ చేయాలని ఆదేశిస్తుండటంతో ఏఎన్ఎంలకు పని ఒత్తిడి పెరిగి మానసిక రుగ్మతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రసాయిలో వైద్య సేవలు అందిస్తూ అన్‌లైన్ పనులు చేయలేక పోతున్నామన్నారు. రోజుకు 12 గంటలు పని చేస్తూ ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిపారు. వెంటనే ఎఎన్ఎంలకు ఆన్‌లైన్ పనుల నుండి మినహాయింపు ఇవ్వాలనికోరారు. ఈకార్యక్రమంలో కారేపల్లి మండలం ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ సభకు భారీగా హాజరు



**టి మీడియా, ఆగస్టు 30, ముదిగొండ:** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు నేలకొండపల్లిలోని శంకర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభకు ముదిగొండ మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి హాజరయ్యారు. మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో ప్రజలు ఉత్సాహంగా సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలిపారు. సభలో వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి.హెచ్.పి.ఎస్.) మండల అధ్యక్షుడు గుంజులూరు రాంబాబు, ఉపాధ్యక్షుడు సైదా పాషా, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి గుర్రం రాము పాల్గొన్నారు. అలాగే ఎం.ఎస్.పి. మండల అధ్యక్షుడు పడిశాల నాగేశ్వరావు, గ్రామ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై సభకు మద్దతు తెలిపారు. ఈ సభలో ప్రజలు ఐక్యంగా తమ సమస్యలు, హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టంగా తెలియజేశారు.



## ఆన్ లైన్ ప్రోగ్రాంనుండి మినహాయించాలి

**-సూపర్వైజర్ కు వినతి పత్రం**

**టి మీడియా, ఆగస్టు 30,పినపాక ప్రతినిధి:**
ఆన్ లైన్ ప్రోగ్రాం నుండి 2 ఏఎన్ఎం లను మినహాయించాలని కోరుతూ శనివారం 2 ఏఎన్ఎం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు కె ఇందిర ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు అశ్వాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్వైజర్ పుష్పావతికి వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కమ్యూనికేబుల్ డిసీజెస్ ( ఎన్ సి డి )2 ఏఎన్ఎం లతో స్క్రీనింగ్ టెస్ట్ లతోపాటు ఆఫ్ లైన్ లో రిపోర్ట్ తయారు చేయాలని తెలియజేయగా, 2 ఏఎన్ఎం లు అందరూ రిపోర్టు తయారు చేశారన్నారు. మళ్లీ ఇప్పుడు ఆఫ్ లైన్ తో పాటు ఆన్లైన్ కూడా చేయాలని ఒత్తిడి చేస్తున్నారని. ఆన్లైన్ చేసే పని ఏఎన్ఎం లది కాదని, ఆన్లైన్ పని ఏఎన్ఎం లకు సంబంధం లేదని, ఇప్పటికే చాలా యాప్స్ ఉండటం వలన తీవ్ర పని ఒత్తిడికి గురై అనేక మానసిక రుగ్మతలకు గురవుతున్నారని, బీపీ, షుగర్, లాంటి అనేక వ్యాధులతో సతమతమవుతున్నారని, రోజుకి 10 నుండి 12 గంటల పాటు పనిచేయాల్సి వస్తుందని, ఒకవైపు ఫీల్డ్ వర్క్ తోపాటు మరొకవైపు ఆన్లైన్ వర్కులు చేయలేకపోతున్నారని, ఆన్లైన్ పని ఒత్తిడి నుంచి, ఏఎన్ఎం లను మినహాయించాలని, మండల మెడికల్ అధికారి అందుబాటులో లేకపోవడం తో, సూపర్వైజర్ పుష్పలత కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.



## గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

**టీ మీడియా, ఆగస్టు 30, కొణిజర్ల**
:మండల పరిధిలో తనికెళ్లలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పాఠశాలనిర్వహణ,విద్యాప్రమాణాలు,భోజనంనాణ్యతనుపరిశీలించారు. విద్యార్థులు కలిసి వారికి ఏమైనా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని కూడా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాల నడుస్తుందా లేదా అని అధికారులు పరిశీలించారు.

## మారెళ్ళపాడు రిజర్వాయర్ పనులు చేపట్టాలి

**-మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి**



**టి మీడియా, ఆగస్టు 30,పినపాక ప్రతినిధి:**
సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి గత ప్రభుత్వ హయాంలో మంజూరైన మారెళ్ళపాడు రిజర్వాయర్ పనులు త్వరిత గతిన పూర్తిచేయాలని ఇరిగేషన్ ఎస్ సి వివివి నరసింహారావును శనివారం బి ఆర్ ఎస్ అశ్వాపురం మండల కార్యదర్శి,మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి కోరారు. అశ్వాపురం మండలం సీతారామ నీళ్లతో సస్యశ్యామలం కావటం కొరకు గత ప్రభుత్వం మారెళ్ళపాడు రిజర్వాయర్ ను మంజూరు చేసిందని,ఈ రిజర్వాయర్ ద్వారా అశ్వాపురం మండలంలో కాకతీయుల కాలం నాటి సుప్రసిద్ధ తుమ్మల చెరువు కు,చింతల చెరువుకు,ఎర్ర బొక్కల చెరువుకు నీళ్లు అందుతాయని, మండల రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఈ పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని కోరారు. ఇందుకు ఇరిగేషన్ ఎస్ సి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు, డి ఈ రమేశ్,సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్, మేఘా ఎజిఎం రాజు పాల్గొన్నారు.

## విశ్రాంత సింగరేణి ఉద్యోగి మృతి



**-సీపీఐ(ఎం) సంతాపం..**

**టి మీడియా, ఆగస్టు 30,పినపాక ప్రతినిధి:**
సీపీఐ(ఎం) సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు బాజీ శ్యాంసుందర్ 62 సంవత్సరాలు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శ్యామ్ సుందర్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు కొడిశాల రాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, బొల్లం రాజు, నాయకులు సంకినేని వెంకటరావు, బండారు సారిక, తదితరులు పాల్గొన్నారు.

# వరదలతో రహదారులు బంద్

**నిత్యవసరాలు అందించాలి :సిపిఎం..**

**టీ.మీడియా,ఆగస్టు30 ,చింతూరు:**
ఐదు రోజులుగా వరదలు రావడంతో రహదారులు బంద్ అయ్యి రాకపోకలు లేని గ్రామాలకు తక్షణమే నిత్యవసరాలు అందించాలని, దోమలు బెడదతో జ్వరాలు ఎక్కువవుతున్న సందర్భంగా ప్రతి కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేయాలని, ఏజీ కోడేరు కేంద్రంలో బోటు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ వరదల వలన ఏజీ కోడేరు, ముకునూరు, కల్లేరు, పీఎస్ పల్లి, రామన్నపాలెం గ్రామపంచాయతీల గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయని, బుధవారం రోజున నిత్యవసరాలు కొనుక్కునే అవకాశం లేకుండా వరదలు వచ్చాయని దానితో 15 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గోదావరికి వరద పెరుగుతుండడంతో రహదారులు ఇప్పట్లో వరద నుండి బయట పడే అవకాశం లేనందున ఈ 15 గ్రామాలకు కనీస అవసరాలు అయినా నిత్యవసరాలు అందించాలని అన్నారు. గత రెండేళు ్గా దోమతెరలు పంపిణీ లేదని ఇప్పటికైనా ప్రభుత్వం జ్వరాల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మండలంలో ఉన్న ప్రతి కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో స్ప్రేయింగ్ చేయించాలని,ఏజీ కోడేరు కేంద్రంగా ఆ మూడు గ్రామాల సౌకర్యార్థం ఒక బోటు ఏర్పాటు చేయాలని



తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ కి అందించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కేజీ కోడేరు లో నిత్యవసరాలు అందిస్తామని మిగతా గ్రామాలకు కూడా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, దోమతెరల పంపిణీకి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిసం సురేష్,పొడియం లక్ష్మణ్, మొట్టమ్ రాజయ్య, కారం నాగేశ్వరరావు, కూర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బలరామ జయంతి వేడుకలు.

**- రైతులకు సత్కారం**



**టీ మీడియా ,ఆగస్టు 30 ,కొణిజర్ల :**
బలరామ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కొణిజర్ల మండలంలో తనికెళ్ల గ్రామంలో 65 సంవత్సరాలు పైబడిన రైతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలగం కుమారస్వామి అఖిల భారతీయ రోజుగార్ ఉపాధి కల్పన ప్రముఖ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జలగం కుమారస్వామి మాట్లాడుతూ రైతులంతా సంఘటితమై ఉన్నప్పుడు మాత్రమే రైతులకు మద్దతు ధర గాని ప్రభుత్వం నుండి ప్రోత్సంగానే ఉంటుంది అని అన్నారు. లేని పక్షంలో రైతులు ఇబ్బంది పడవలసి వస్తుంది అని . సమాజంలో సినీ ప్రముఖులకు రాజకీయ నాయకులకు గుర్తింపు ఉంటుంది కానీ రైతులని గుర్తించకుండా విస్మరిస్తున్నారు అని అన్నారు. బలరాముడు జయంతి సందర్భంగా ఇంకా వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులను తగిన గౌరవం కల్పించి సత్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన మండలంలో ఉప్పల చిలక గ్రామానికి చెందినటువంటి సోమ దర్యా సింగ్(31) యువ రైతు ఎల్ అండ్ టి లో ఉద్యోగం వచ్చినప్పటికీ వ్యవసాయం మీద మక్కువ తోటి డ్రాగన్ ఫ్రూట్స్, మష్రుఉమ్స్ పండిస్తూ యువకులకు ఆదర్శంగా ఉన్నటువంటి యువకుడిని కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మందడపు రామారావు ఖమ్మం జోనల్ కార్యదర్శి, కవిడ మురళీకృష్ణ మాతృభూమి వైరా ఎఫ్ఈఓ చైర్మన్, భారతీయ కిషన్ సంగ్ మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ ,కొండపర్తి నరేష్, యాస సత్యనారాయణ, కవిడ రాంబాబు, ఆదినారాయణ ,అదేవిధంగా పెద్ద ఎత్తున మహిళా రైతు కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు ముసాయిదాపై సమావేశం

**టి మీడియా, ఆగస్టు 30,పినపాక ప్రతినిధి:**



స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై, ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం అశ్వాపురం ఎంపీడీవో గద్దల రవీంద్ర ప్రసాద్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామపంచాయతీలో వార్డుల వారీగా ఓటర్ జాబితా సిద్ధం చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీవో ముత్యాలరావు, సూపరిం టెండెంట్ పిచ్చేశ్వరరావు, మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు అరెస్ట్.

**- సీఐ రవి కుమార్**



**టి మీడియా, ఆగస్టు 30, బయ్యారం :**
మండలం కేంద్రం జగ్గుతండా ఎక్స్ రోడ్ వద్ద బయ్యారం ఎస్ఐ తిరుపతి తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగాలి అనుమానస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రవి కుమార్ తెలిపారు.లి నిందితుల వివరాలు విలేకరులకు తెలియజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితులు ఇర్సులాపురం గ్రామానికి చెందిన గుడ్ల సాయి, బయ్యారం గ్రామానికి చెందిన మక్కాల నవీన్, గార్ల మండలం, గుంపెల్లగూడెం కి చెందిన రెబెల్ల సాయి ప్రకాష్, వరంగల్ జిల్లా పొన్నేకల్ గ్రామానికి చెందిన జన్ను దిలీప్ తో పాటు ఒక బాల నేరస్తుడిని అరెస్ట్ చేసినట్టులి ఎస్ఐ తిరుపతి తెలిపారు. నిందితుల దగ్గర నుండి 300 గ్రాముల గంజాయి, 3 ద్విచక్ర వాహనాలు, 3 మొబైల్ ఫోన్స్లి స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సీఐ రవి కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ ఎస్డి.మైబూబి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీల సమావేశం

**అధికారి ప్రతిపక్షం నాయకులు గైర్హాజరు**

**టి మీడియా, ఆగస్టు 30,అశ్వారావుపేట:**గ్రామపంచాయతీ ఎన్నికలు %-% 2025 ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీఓ అప్పారావు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఫోటో ఓటర్ ముసాయిదా జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితా ముసాయిదా అభ్యంతరాల పై మండలములోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం),సీపీఐ,బీజేపీ,టీడీపీ,జన సేన ప్రతినిధులు చిరంజీవి,రామక్రిష్ణ,మెట్ట వెంకటేష్,కట్రం స్వామి దొర,నార్లపాటి శ్రీను లు హాజరు అయ్యారు. అధికారి ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు డుమ్మా కొట్టారు.



## సీపీఎస్ రద్దుకై బైక్ ర్యాలీ

**టీ మీడియా,ఆగస్టు30,నల్లగొండ :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పీఆర్టీయూ భవన్ నుండి రామగిరి, శివాజీ నగర్, వివేకానంద విగ్రహం, హైదరాబాద్ రోడ్డు, ఎన్జీ కళాశాల మీదుగా కొనసాగిన ర్యాలీ గడియారం సెంటర్కు చేరుకుంది. అక్కడ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కాళం నారాయణ్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా నుండి పీఆర్టీయూ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీలో జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షం గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు తిరందాస్ సత్తయ్య, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది ప్రజా వ్యతిరేకత

అని అన్నారు కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు 24 గంటలు కరెంటు, సీజన్ కు ముందే రైతులకు రైతు బంధు ఇచ్చారు అని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 90 శాతం సీట్లు టిఆర్ఎస్ ప్రభుత్వానికి వస్తాయని, జిల్లా పరిషత్ చైర్మన్ కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం అభ్యర్థికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జడ్పీటీసీ కి పోటీ చేసే అభ్యర్థులు తమ బయోడేటా ఫామ్ ని జిల్లా కార్యాలయంలో నూ, నియోజకవర్గం ఇన్చార్జి కి తమ అప్లికేషన్ ఇవ్వాలని అన్నారు.పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు ఇస్తాం తప్ప ఇంట్లో పడుకోని పెత్తనం చేసే వారికి పదవులు ఇవ్వము అని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వర రావు,యూఎస్ ప్రకాశ్ రావు,శ్రీరామమూర్తి,మందపాటి రాజమోహన్ రెడ్డి,సత్యవరపు సంపూర్ణ లు పాల్గొన్నారు.